


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17 వ వసంతంలోకి



మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

శనివారం 4 మే 2024 పేజీలు 8

# ఎంసిసి ఉల్లంఘనలపై అప్రమత్తంగా....

# నివేదికలు వెంటనే సమర్పించాలి

సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రం పనితీరును పరిశీలించిన రాహుల్ రాజ్

## మెదక్ జిల్లా రిటర్నింగ్ అధికారి రాహుల్ రాజ్





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అక్రమ నగదు, మధ్యం జప్తు, అభ్యర్థుల ఎన్నికల ఖర్చు వివరాలు,1950 టోల్ ఫ్రీ నెంబర్, సి విజల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులు, సామాజిక మాధ్యమాల్లో గమనించే ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు మొదలగు నివేదికలను ప్రతిరోజు సకాలంలో సమర్పించాలని మెదక్ పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాహుల్ రాజ్ అన్నారు.శుక్రవారం మెదక్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఎన్నికల సమీకృత ఫిర్యాదులు పర్యవేక్షణ కేంద్రం ను, మీడియం సందీప్ ఎం సి ఎం సి మీడియా సెంటర్ ను, నోడల్ ఆఫీసర్ రామచంద్ర రాజు తో కలిసి పరిశీలించారు.పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సమీకృత జిల్లా ఫిర్యాదుల కేంద్రం లో ఉఇబ మానిటరింగ్, 1950 కాల్ సెంటర్, కంట్రోల్ రూం, సి - విజిల్, ఎంసీఎంసి, సోషల్ మీడియా విభాగాల పనితీరును ఈ సందర్భంగా ఈ డి యం సందీప్ నోడల్ ఆఫీసర్ రామచంద్ర రాజు ఎన్నికల రిటర్నింగ్ అధికారి గారికి వివరించారు. ఎన్నికల సమీకృత జిల్లా ఫిర్యాదుల కేంద్రం పనితీరు పట్ల రిటర్నింగ్ అధికారి సంతృప్తి వ్యక్తం చేశారు.

# ప్రారంభమైన పోస్టల్ ఓటింగ్



జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో జిల్లాలో ఐదు పోలింగ్ కేంద్రాల ఏర్పాటు : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

వివరాలు 4లో

# దద్దరిల్లిన.... బొల్లారం..!

- వేల సంఖ్యలో తరలిన గులాబీ దండు
- అడుగడుగున ఘన స్వాగతం
- పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపిలకు బుద్ధి చెప్పండి

: మంత్రి హరీష్ రావు పిలుపు




జిన్నారం మేజర్ న్యూస్: బొల్లారం మున్సిపాలిటీలో ఏర్పాటుచేసిన బిఆర్ఎస్ పార్టీ లోక్ సభ ఎన్నికల ప్రచారంలో పాల్గొని, పార్టీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి విజయానికి సంపూర్ణ సహకారం అందించి, కారు గుర్తుపై ఓటు వేయాలని విజ్ఞప్తి చేసిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు. హాజరైన స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, పార్టీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ కొలన్ రోజా బాల్ రెడ్డి , మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి , పార్టీ మున్సిపల్ అధ్యక్షులు వి.హనుమంత్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొలన్ రవీందర్ రెడ్డి, కౌన్సిలర్లు వి. వేణు పాల్ రెడ్డి, కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఓటర్ స్లిప్పుల పంపిణీ

## పరిశీలించిన జిల్లా కలెక్టర్



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని కింది బజార్, వార్డు నెంబర్ మూడు లోని, పోలింగ్ స్టేషన్ 80 పరిధిలో ఓటర్ స్లీప్ల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు శుక్రవారం పరిశీలించారు. బి ఎల్ వోలు ఇంటింటికి తిరిగి ఓటర్ ఇన్ఫర్మేషన్ సభ్యులు పంపిణీ చేయాలన్నారు. రాజకీయ పార్టీల ఓటర్ లిప్ల పంపిణీ పై సమాచారం అందించాలన్నారు. రాజకీయ పార్టీల నాయకులతో ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయరాదు అన్నారు. వారితో కలిసి ఓటర్ స్లిప్పులు పంపిణీ చేస్తూ ఫోటోలు దిగరాదని బిఎల్ఓ లకు సూచించారు. ప్రతి ఒక్క ఓటర్కు ఓటర్ స్లిప్పులు పోలింగ్ స్టేషన్ అడ్రస్తో కూడిన వివరాలను ఓటు హక్కు వినియోగం ప్రాధాన్యత స్లిప్పులను పంపిణీ చేయాలని సూచించారు.



### ప్రతి ఒక్క ఓటరు ఓటింగ్ లో పాల్గొనాలి

ఓటు హక్కు వినియోగించుకోవడం భారతదేశ పౌరుడిగా ప్రతి ఒక్కరి కర్తవ్యం అని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. హోమ్ ఓటింగ్ ఎంపిక చేసుకున్న వ్యక్తులు ఇంటి వద్దనే ఉండి అధికారులకు సహకరించాలని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. 80 సంవత్సరాల పైబడిన వయోవృద్ధులు, వికలాంగులు పోలింగ్ బూత్ కు వరకు వచ్చి ఓటు వేయలేని, నడవలేని స్థితిలో ఉన్నవారికి సాక్ష్యం ఆప్ ద్వారా నమోదు చేసుకున్న వారందరికీ హోం ఓటింగ్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఇంకా ఎవరైనా మిగిలిపోయిన నడవలేని స్థితి లేని లోని వ్యక్తులకు ఉంటే వారి సాక్ష్యం యాప్ లో తమ పేరు వివరాలు నమోదు చేస్తే వారిని అధికారులు పోలింగ్ స్టేషన్ వరకు రవాణా సౌకర్యం కల్పించి ఓటు వేయించి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హోమ్ ఓటింగ్ కోసం ఎంపిక చేసిన వ్యక్తులు ఇంటి వద్దనే ఉండి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ తహసీల్దార్ విజయలక్ష్మి,బి ఎల్ ఓ సూపర్ వైజర్ లు, బి ఎల్ ఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

# గడపగడపకు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో వెళ్లాలి

## కాంగ్రెస్ పార్టీ అమలుకు సాధ్యమయ్యే పథకాలనే ప్రవేశపెడుతుంది : బండి రమేష్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ అమలుకు సాధ్యమయ్యే పథకాలనే ప్రవేశపెడుతుందని, ప్రజలను మభ్యపెట్టే హామీలు ఇవ్వదని బండి రమేష్ అన్నారు. గురువారం రాత్ర అల్లాపూర్ కెపిహెచ్బి బాలాజీ నగర్ తో పాటు శుక్రవారం బాలానగర్ పార్టీ కార్యాలయంలో బాలనగర్ డివిజన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాలకు బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై బూత్ ఏజెంట్స్ నిర్వహించాల్సిన పాత్రపై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో కరపత్రాన్ని ప్రభుత్వం చేపడుతున్న అభివృ్ఎద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ముద్రించిన కరపత్రాలని తీసుకు వెళ్లి ప్రజలకు వివరించి వారి మనసులను చూరగొనాలన్నారు.బూత్ కమిటీ ఏజెంట్ గా నియమితులైన ప్రతి ఒక్కరు తమ డివిజన్ పరిధిలోని ప్రతి గడప వెళ్లాలని పార్టీ మ్యానిఫెస్టో ను ప్రజలకు అందజేసి కాంగ్రెస్ కే ఓటు వేసేలా చూడాలన్నారు. పూర్తిస్థాయిలో బూత్ కమిటీల నియామకం అనంతరం ఏజెంట్స్ ఆయా డివిజన్ల లో డివిజన్ అధ్యక్షులు స్థానిక నాయకులతో కలిసి సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ వినయ్ రెడ్డి ,టిపిసిసి ప్రతినిధులు సత్యం శ్రీరంగం, నాగిరెడ్డి, వుప్ప రెడ్డి, సంజీ గౌడ్, వులి శివకుమార్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, లక్ష్మయ్య, మధు గౌడ్, టైగర్ యాదగిరి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో ముందున్న బీఆర్ఎస్



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః గాంధీనగర్ డివిజన్ పరిధిలో బీఆర్ఎస్ గెలుపు కోసం ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, యువనేత ముఠాజయసింహాలు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పద్మారావు గౌడ్‌ను గెలిపించాలనిప్రజలను కోరారు.

## హస్తం గుర్తుకే ఓటేద్దాం.. కాంగ్రెస్ పార్టీ నే గెలిపిద్దాం : జగదీశ్వర్ గౌడ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీతోనే అభివృ్ఎద్ధి మరింత సాధ్యమవుతుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను పక్కగా అమలు చేస్తారని, హస్తం గుర్తుకు ఓటు వేసి రంజిత్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని జగదీశ్వర్ గౌడ్ కోరారు. శుక్రవారం చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో ఆల్విన్ కాలనీ డివిజన్ తరవున అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించుకోవడానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, 124 డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శంశిగుడా పరిధిలోని సాయి చరణ్ కాలనీ, ఇందిరానగర్ కాలనీలలో పాదయాత్ర చేస్తూ ఇంటింటికి వెళ్లి కాలనీ వాసులను ఆప్యాయంగా పలకరిస్తూ హస్తం గుర్తుకే ఓటు వేయాలని ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కరపత్రాలు పంచుతూ చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్.జి రంజిత్ రెడ్డికి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అనుబంధ, బస్తి కమిటీ సభ్యులు, పార్టీ శ్రేణులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసిన ప్రజలు



దుండిగల్ మేజర్ న్యూస్ : స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీకి చెందిన మహిళలు శంభీపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా తాగు నీటి సమస్యతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, సమస్యను పరిష్కరించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్సీ సంబంధిత అధికారులకు ఫోన్ చేసి తక్షణమే నీటి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. నీటి సరఫరాలో అంతరాయం లేకుండా, సమస్యను వెంటనే పరిష్కారం దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

## తప్పనిసరి పరిస్థితుల్లో కాంగ్రెస్‌కు సీపీఎం మద్దతు!



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః "బీజేపీ నయవంచన -10పంవత్సరాల నిరంకుశ పాలన 10దారుణ మోసాలు" శీర్షికన రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక ఓ బుక్‌లెట్‌ను ప్రచురించి సుందరయ్యవిజ్ఞానకేంద్రంలో విడుదల చేసింది. వినయ్‌కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్‌కు తప్పనిసరి పరిస్థితుల్లో సీపీఎం మద్దతు తెలుపుతుందన్నారు.కాంగ్రెస్ , బీజేపీలు చేసిన ఎన్నో చారిత్రిక తప్పిదాలు దేశప్రగతిపై ప్రభావం చూపాయన్నారు. కేంద్రస్థాయిలో లోక్‌సభఎన్నికల సందర్భంటో కాంగ్రెస్‌కు సీపీఎం మద్దతు తెలుపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలకపల్లి రవి పాల్గొన్నారు.



కాప్రా, మేజర్ న్యూస్.. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మీర్పేట్ హెచ్ బీ డివిజన్ పరిధిలోని వేంకటేశ్వరనగర్ కాలనీలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డి లు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. . ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, ఉల్లెం బాలరాజు, భూపతి అశోక్, సాయి కుమార్, వసంతరావు, బోదాసు రవి, శివాజీ, నవీన్ గౌడ్, వూస రమేష్, కత్తుల రాజ్ కుమార్, మోహన్, హరినాథ్ రెడ్డి, భూపాల్ గౌడ్, కొయ్యడ జయపాల్, నరహరి, మౌల, అజయ్, కుమార్, చక్రవర్తి, నిసార్ అహ్మద్ గోరి, శేఖర్ గౌడ్, దండెం నరేందర్, మహిళా నాయకులు భూలక్ష్మి, అలివేలు, భారతి, రత్నమాల, లక్ష్మి, లావణ్య, శారద, శ్రీవాణి కొమురమ్మ, మరియు వివిధ పార్టీల నాయకులు, కార్మిక నాయకులు, పారిశుధ్య, ఇతర సంఘాల కార్మికులు పాల్గొన్నారు.

## మియాపూర్ డివిజన్‌లో సత్యం రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ రంజిత్ రెడ్డి మద్దతుగా ఎన్నికల ప్రచారం



హఫీజ్ పెట్ ,మేజర్ న్యూస్ : చేవెళ్ళపార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డికి మద్దతుగా శేరిలింగంపల్లి నియోజకవర్గం పిసిసి ప్రతినిధి సత్యం రావు ప్రత్యేక ప్రచార సారథి గా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ డివిజన్ లో గల టాకీ టౌన్ నుండీ విడియా కాలనీ, టేకు నర్సింహనగర్, చిరంజీవి నగర్ , ప్రగతి ఎంక్లేవ్, మియాపూర్ లలో డప్పు వాయిద్యాలతో , బాణా సంచా కాల్చి మహిళలు బోనం ఎత్తుకుని వినూత్నంగా ప్రదర్శన చేస్తూ చేతి గుర్తుకు ఓటు వేయండి, రంజిత్ రెడ్డి ని గెలిపించండి అంటూ నినాదాలు చేస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు, రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనను చూసి ఎంపీ గా రంజిత్ రెడ్డి కి ఓటు వేయండి కాంగ్రెస్ పార్టీ కీ మద్దతు ఇవ్వండి అని ఆయన ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యఈ క్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ , రంజిత్ రెడ్డి కుటుంబ సభ్యులు ప్రతిభ, మీనా లు బ్లాక్ ప్రెసిడెంట్ ఇలియాస్ షరీఫ్ , ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ నడిమింటి కృ్ఎష్ణ, కాట నరసింహా గౌడ్, తాండ్ర రామచందర్ గౌడ్ , రాజి రెడ్డీ ,స్టేట్ మైనారిటీ వైస్ చైర్మన్ మహ్మద్ జమీర్, రంగా రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి భరత్ గాంధీ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ రావు, శేరిలింగంపల్లి నియోజకవర్గ మైనారిటీ సెల్ నాయకులు జమీల్, సినియర్ నాయకులు మన్నేపల్లి సాంబశివ రావు, మియాపూర్ డివిజన్ నాయకులు దోర్నాల రవికుమార్ గౌడ్, రాంబాబు, సురేష్ యాదవ్, ప్రవీణ్ , నవీన్, మధు, మహిళలు పాల్గొన్నారు.

## చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ పార్టీని తిరుగులేని శక్తిగా మార్చాలి : కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసి పార్టీని తిరుగులేని శక్తిగా తయారు చేయాలని, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రతి ఒక్కరు చేవెళ్ల అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపుకై కృ్ఎషి చేయాలని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, 124 డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి సోదరుడు నరేందర్ రెడ్డిల సమక్షంలో ఆల్విన్ కాలనీ ఫేస్ 1 కాలనీకి చెందిన బిఅరెస్ పార్టీ సీనియర్ నాయకుడు, కాలనీ అధ్యక్షుడు అయిన బత్తిన వెంకటేష్ గౌడ్ తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ కండువా కప్పుకుని పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృ్ఎష్ణ గౌడ్, సమ్మారెడ్డి, అనిల్ రెడ్డి, గిరి ప్రసాద్ రెడ్డి, సంజీవ్ రెడ్డి, కృ్ఎష్ణ ముదిరాజ్, సయ్యద్, యదగిరి, నరసింగరావు, రఘు, హేమలత, ఖదీర్, నరసింహ రెడ్డి, వెంకటస్వామి, సోమయ్య గౌడ్, సాంబయ్య, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# పట్నం సునీతా మహేందర్ రెడ్డి గెలుపు -ఎల్బీనగర్ అభివృద్ధికి మలుపు



- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్
- నిర్విఘ్నంగా ఆరు గ్యారెంటీలు అమలు
- బీఆర్ఎస్- బిజెపిలవి అసత్య ఆరోపణలు
- బడుగు- బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యం
- కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి

కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ ;ఎల్బీనగర్ నియోజకవర్గం అభివృాఎద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి నీ భారీ మెజార్టీతో గెలిపించాలని జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి కోరారు .డివిజన్ పరిధిలోని కాకతీయ కాలనీలో నిర్వహించిన ఎన్నికల సమావేశానికి మాజీ కార్పొరేటర్ ముద్ర బోయిన శ్రీనివాసరావు, ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి హాజరైనారు. ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలలో ఐదు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేసిందని ఆయన పేర్కొన్నారు. బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు కావాలని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అట్టి ఆరోపణలను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పథకాలు పొందిన లబ్ధిదారులు తీవ్రంగా ఖండించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గం ఏర్పడ్డ నాటి నుండి రాష్ట్ర అభివృాఎద్ధి కోసం పేద ప్రజల అభ్యున్నతి కోసం కృాఎషి చేస్తున్నారని తెలిపారు. మహిళలకు ఉచితంగా బస్సు సౌకర్యం ,200 యూనిట్లలోపు కరెంటును వినియోగించుకున్న వారికి ఉచిత కరెంటు, ఆరోగ్య శ్రీ పథకం ద్వారా కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం పొందిన వారికి పది లక్షల రూపాయలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ గృాఎహాలను మంజూరు చేసినట్లు తెలిపారు. మహిళలకు 500 రూపాయలకే సిలిండర్ను అందిస్తున్నట్లు తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో నాడు ఎమ్మెల్సీ కోడ్ ఉన్నందున అట్టి పథకాలు అమలు కాలేదని తెలిపారు. పార్లమెంటు ఎన్నికల కోడ్ అయిపోయిన మరుసటి రోజు నుండి ప్రతి పథకము అమల్లో ఉంటుందన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి బిజెపి టిఆర్ఎస్ పార్టీలు తమ ఉనికిని కాపాడుకోవడం కోసం ప్రభుత్వం పై వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరు చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ముద్ర పోయిన శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఆయన పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు పల్సమ్ శ్రీధర్ గౌడ్,మహిళా అధ్యక్షురాలు రాజేశ్వరి, వసంత, నూర్జన్ని, జ్యోతి,శ్రీధర్ గౌడ్, శివ గౌడ్,అమీర్, ప్రవీణ్ రెడ్డి, రోహిత్, నరేందర్, శ్రీనాథ్ రావు,గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## ఈటల రాజేందర్ గెలుపు ఖాయం : పులిగొల్ల శ్రీ లక్ష్మీ యాదవ్



అల్లాపూర్, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం బిజెపి పార్టీ అభ్యర్థి ఈటెల రాజేందర్ రోజురోజుకు ప్రజల మద్దతు పెరుగుతూ వస్తుందని బిజెపి అల్లాపూర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ శ్రీలక్ష్మి వులి గొల్ల యాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం కూకట్ పల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్ డివిజన్ న్యూ రామారావు నగర్ గణేష్ నగర్లలో ఈటెల రాజేందర్ డోర్ టు డోర్ ఎన్నికల ప్రచార కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా శ్రీలక్ష్మి యాదవ్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృాఎద్ధిని చూసి త్వరలో జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి ఈటల రాజేందర్ భారీ మెజారిటీతో గెలిపిస్తే మన డివిజన్ ఎంతో అభివృాఎద్ధి చెందుతుందని, అదేవిధంగా పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న బిజెపికి ఈసారి ప్రజలు బ్రహ్మరథం పట్టాలని సూచించారు. గడచిన పదేళ్ల అభివృాఎద్ధిని చూసి మోదీ నాయకత్వాన్ని గుర్తించి ఓటు వేయాలని, అదేవిధంగా రేపటి తరాలకు మంచి భవిష్యత్తు అందాలంటే ఒక బీజేపీ పార్టీతోనే సాధ్యమవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న బిజెపి మైనారిటీ జిల్లా సెక్రెటరీ శ్రీనివాస్ యాదవ్, మరియు ఎస్సీ మొర్చ అధ్యక్షులు మల్లేష్, రామ్మోహన్, శివ యాదవ్, పాల శ్యామ్, వసంత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిపై కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఫైర్



హైదరాబాద్, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివిధ ప్రచార సభలలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ గారి పైన తప్పుడు ఆరోపణ చేస్తున్నారని, సంస్కారం లేని భాషను ఉపయోగిస్తున్నారని బిజెపి సీనియర్ నేత, ఆ పార్టీ చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆరోపించారు. హైదరాబాదులోని భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించిన ఆయన రేవంత్ రెడ్డి భాష తెలంగాణ గౌరవాన్ని తగ్గిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి గాడిద గుడ్డు ఇచ్చిందంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. గత పది ఇళ్లలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం రాష్ట్రానికి కోట్లాది రూపాయలను వివిధ సంక్షేమ పథకాల రూపంలో అందించిందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి వివరించారు. ఉచిత బియ్యం, వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర, రైతులకు సబ్సిడీపై ఎరువులను అందించిన విషయాన్ని ఆయన వివరించారు. ఆరు గ్యారెంటీ ల పేరు చెప్పి, రుణ మాఫీ పేరు చెప్పి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు గాడిద గుడ్డుని ఇస్తున్నారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎద్దేవా చేశారు. వ్యక్తిగత విమర్శలు వద్దు..

సీఎం రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పైన, కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల అభ్యర్థి రంజిత్ రెడ్డి తన పైన వ్యక్తిగత విమర్శలు మానుకోవాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి హితవు పలికారు. రంజిత్ రెడ్డి తన పైన, తన ప్రధాన అనుచర్లపైన గతంలో తప్పుడు కేసులు పెట్టించాడని ఆరోపించారు. ఆయనకు దమ్ముంటే భార్య, తల్లిపై విమర్శలు మాని ప్రజా సమస్యలపై స్పందించాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి సూచించారు. గత ఐదేళ్లలో రంజిత్ రెడ్డి చేవెళ్ల నియోజకవర్గం ఇలాంటి ఉపయోగకరమైన పనులు చేయలేదని అన్నారు. ఈసారి ఎన్నికల్లో ఓటమి ఖాయం అని తెలిసే తన మెజార్టీని తగ్గించేందుకు తన పేరుతోనే ఉన్న కొంత మందితో నామినేషన్లు వేపిచ్చి ప్రజలను అయోమయానికి గురిచేసి ఎందుకు ప్రయత్నిస్తున్నారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆరోపించారు.రిజర్వేషన్లకు బిజెపి వ్యతిరేకం కాదు..భారతీయ జనతా పార్టీ అంబేద్కర్ విధానాలను ముందుకు తీసుకుపోతుందన్నారు కొండా విశ్వేశ్వర్ రెడ్డి. అంబేద్కర్ చూపిన మార్గంలో రిజర్వేషన్లను కొనసాగిస్తామని వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ రద్దు చేయమని ఆయన స్పష్టం చేశారు. రిజర్వేషన్లు రద్దు చేస్తామంటూ కాంగ్రెస్ చేస్తున్న ప్రచారాన్ని ఆయన తప్పుపట్టారు. రాజ్యాంగ స్ఫూర్తికి, సుప్రీంకోర్టు తీర్పులకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ కొన్ని వర్గాలకు మాత్రమే రిజర్వేషన్లు కల్పించిందని, వాటిని మాత్రమే భారతీయ జనతా పార్టీ రద్దు చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ నిజమైన మతతత్వ పార్టీ అని, అందుకే ఆ పార్టీ నేత రాహుల్ గాంధీ వయనాడు పారిపోయి పోటీ చేస్తున్నారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి విమర్శించారు. ఈ సమావేశంలో బీసీ మోర్చా అధ్యక్షులు ఆనంద గౌడ్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు చంద్రశేఖర్ చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, రాజేంద్రనగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి, పార్టీ సునీత, పోరెడ్డి కిషన్, మల్లేష్, నందు తదితరులు పాల్గొన్నారు.



## హయత్ నగర్లో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ రోజు శుక్రవారము ఉదయము ఎల్బీనగర్ నియోజకవర్గం హయత్ నగర్ డివిజన్ పరిదిలోని ఉషోదయ కాలనీ, కాజ్ బాగ్ , ఒల్డ్ విలెజ్ , సాయి కాలనీ , రంగ నాయకుల గుట్ట , సుదీర్ కుమార్ కాలనీ , బంజారా కాలనీలలో హయత్ నగర్ డివిజన్ అద్యక్షులు చెన్నగొని రవీందర్ గౌడ్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి , టి పి సి సి ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్ , ఎల్బీనగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముద్దగొని రామ్మోహన్ గౌడ్ , రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి , టి పి సి సి ప్రతినిథి జక్కిడి ప్రభాకర్ రెడ్డి పాల్గొని ఇంటిటికి తిరిగి హస్తం గుర్తుకు ఓటు వేసీ భారీ మెజారిటితో గెలిపించాలని కోరారు . ఈ ప్రచారంలో గుర్రం శ్రీనివాస్ రెడ్డి , ఎల్బీనగర్ యూత్ కాంగ్రెస్ అద్యక్షులు గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి , భీమిడి రామకృాఎష్ణ రెడ్డి, పన్యాల జైపాల్ రెడ్డి , బొంగు వెంకటేష్ గౌడ్ , లింగం సందీప్ , కళ్లెం నరసింహా రెడ్డి, కళ్ళెం సుజాత రెడ్డి , గోవర్ధన్ నాయక్ , సీతారామ్ నాయక్ , కల్యాణ్, గణపతి, సర్వేశ్ తదితరులున్నారు.

## సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం కో ఆర్డినేటర్గా కన్నా మహేష్కుమార్



వనస్థలిపురం, మేజర్ న్యూస్ః సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్గా ఎల్బీనగర్ నియో జకవర్గంనకు చెందిన కన్నా మహేష్ కుమార్ నియ మితులయ్యారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ దీపా దాస్ మున్షీ, ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్ కుమార్గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ సెగ్మెంట్లలో కాంగ్రెస్ పార్టీ విజయం మహేష్కుమార్ భాగస్వామి ఆయ్యారు. అందులో భాగంగా నేడు కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ అసెంబ్లీ నియజకవర్గం కో ఆర్డినేటర్గా నియమించారు. నాపై నమ్మకంతో తనను సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం కో ఆర్డినేటర్గా నియమించినందుకు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, పార్టీ ఇన్చార్జ్ దీపాదాస్మున్షీ, రేణుకాచౌదరిలకు మహేష్కుమార్ ధన్యవాదాలు తెలియజేశారు.

# అమలుకు నోచుకోని హామీలపై గద్దె నెక్కిన కాంగ్రెస్: ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ ;అమలుకు నోచుకోని అబద్ధాల హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ , ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల కోసం మళ్ళీ అబద్ధాల హామీలతో ప్రజల ముందుకు వచ్చి మాయమాటలు చెబుతున్నారని మహేశ్వర నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ అన్నారు. శుక్రవారం సరూర్నగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల కోసం కృాఎషి చేసే కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నేతృాఎత్వంలో భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని అన్నారు. బిజెపి దేవుడి పేరుపై రాజకీయం చేస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలలకే ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందన్నారు. దీంతో ప్రజలు మళ్ళీ కేసీఆర్ పాలననే కోరుకుంటున్నారని తెలిపారు. ప్రచారంలో సరూర్నగర్ ,ఆర్కే పురం డివిజన్లో తిరుగుతుంటే ఈ డివిజన్ కార్పొరేటర్లు చేసిన అభివృాఎద్ధి కనబడటం లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాన్ని ఎండగట్టి చేవెళ్లలో కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. త్వరలో బిఆర్ఎస్ లో భారీ చేరికలు ఉంటాయని తెలిపారు. టిఆర్ఎస్ పార్టీలోనే అందరికీ సముచిత గౌరవము, న్యాయం ఉందని, ఇతర పార్టీలో గౌరవం లేక మళ్లీ పార్టీలోకి తిరిగి వస్తామని అంటున్నారని తెలిపారు. ఆకుల అరవింద్ మాట్లాడుతూ కాంగ్రెస్ లో రెడ్లకే గౌరవం ఉందని, బీసీ, ఎస్సీ, ఎస్టీలకు గౌరవం లేదన్నారు.కేఎల్ ఆర్ కు నియోజకవర్గం పై అవగాహన లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అంకిరెడ్డి, అశోక్, ఋషి ,సుధామ, ఇస్మాయిల్,జహీర్, ఉషా తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డితో కలిసి ప్రచారంలో పాల్గొన్న పులిమామిడి రాజు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : గజ్వేల్ పట్టణ సమీపంలోని ఒంటిమామిడి గ్రామ శివారు వద్ద గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, వారి కుమార్తె ఆంక్షారెడ్డి అనుచర గళంతో కలిసి మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు పక్షాన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా నాయకులు పులిమామిడి రాజు పాల్గొనడం జరిగింది. పులిమామిడి రాజు మాట్లాడుతూ మన బిసి బిడ్డ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అందరిని అన్నా, అక్కా, చెల్లి, అన్నా, తమ్మి, అమ్మ, చిన్నమ్మ, కాకా, మామ అని ప్రతి ఒక్కరిని సంభోదిస్తూ మృధుస్వభావం కలిగిన వ్యక్తి మన నీలం మధు. ఒక సర్పంచ్ నుండి నేరుగా ఎంపీ సీటు సంపాదించి, మానవసేవే మాధవ సేవ అనే నినాదంతో ముందుకెలుతూ అందరి మన్ననలను అందుకుంటున్న మన నీలం మధు గెలుపు కొరకు కాంగ్రెస్ పార్టీలో చేరినటువంటి మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ ఉద్యమకారులు ఆర్. సత్యనారాయణ గారికి మరియు వారితో పాటు కాంగ్రెస్ పార్టీలో చేరిన కొండాపూర్ నుండి ఎ.నరసింహారెడ్డి, మన్నెం లక్ష్మణ్, రాజమౌళి, పండరి, నూతన్ కుమార్, జిట్టె రవి వారికీ ప్రతేక ధన్యవాదాలు తెలియజేశారు. ఒక మంచి ఆలోచన మంచి నిర్ణయానికి దారి తీస్తే, ఆ మంచి నిర్ణయం మనందరికి మంచి ఫలితాన్ని ఇస్తుందని పులిమామిడి రాజు అన్నారు. అందరికి అందుబాటులో ఉండే మంచి నాయకుడు మన నీలం మధును మెదక్ పార్లమెంట్ ఎంపీగా భారీ మెజారిటీతో గెలిపించవలసిందిగా ప్రతి ఒక్కరిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ఎల్గొయి ప్రభాకర్, నల్ల సాయి కిరణ్, నందు, తాలెల్మా రమేష్ , రాగం అనిల్, గుణాకర్, చిన్న, సోమశంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

# ప్రారంభమైన పోస్టల్ ఓటింగ్

## జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో జిల్లాలో ఐదు పోలింగ్ కేంద్రాల ఏర్పాటు : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు




సంగారెడ్డి మీడియా న్యూస్ ప్రతినిధి ; ఎన్నికల విధులు నిర్వర్తించే ఉద్యోగుల కోసం పోస్టల్ బ్యాలెట్ ను నేటి నుండి ఈనెల 8వ తేదీ వరకు వినియోగించుకోవచ్చని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కేంద్రాలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు, ఆయా ఓటర్లు ఎంచుకున్న నియోజకవర్గం ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్లో లేదా అదనపు ఫెసిలిటేషన్ సెంటర్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని తెలిపారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఈ కేంద్రాలు పని చేస్తాయన్నారు. సంగారెడ్డి నియోజకవర్గంలో సంగారెడ్డి లోని బాలికల జూనియర్ కళాశాలలో ,పటాన్చెరు లో ఎంపీడీవో కార్యాలయం సమీపంలోని శ్రీ శక్తి భవనంలో, జహీరాబాద్ లో గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో ,ఆందోళన ఆర్డీవో కార్యాలయం జోగిపేట లో, నారాయణఖేడ్ లో గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటీషియన్ సెంటర్లు, అదనపు ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు, వీటిని పోస్టల్ కోసం దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులు వినియోగించుకోవాలని కోరారు.

# అభివృద్ధిని చూసి బిజెపికి ఓటు వేయాలి

## పేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : గత పది సంవత్సరాల కాలంలో ప్రధానమంత్రి మోడీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను చూసి మూడోసారి భారతీయ జనతా పార్టీని ప్రజలు గెలిపించాలని పెద్దశంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ అన్నారు.. శుక్రవారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని ఇసుక పాయల తాండ ఆరేపల్లి గొట్టిముక్కల రాఘవాణి తాండ పెద్దశంకరపేట పట్టణంలో బిజెపి నాయకులు కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.. బిజెపి ప్రభుత్వ హయాంలో నే 161వ జాతీయ రహదారి పనులు జరిగాయి అన్నారు.. గరీబ్ కళ్యాణ్ అన్న యువజన ద్వారా దేశంలో 80 కోట్ల మందికి ఉచితంగా ప్రతి ఒక్కరికి బియ్యం కేంద్ర ప్రభుత్వం సరఫరా చేసిందన్నారు.. ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను చూసి జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి బీబీ పాటిల్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు నాయకులు సూర్య ప్రకాష్ వడితే సుభాష్ శ్రావణ్ కుమార్ మంగలి కృష్ణ శ్రీహరి సంగమేశ్వర్ బొగుడాల కృష్ణ సాయిలు ఆయా గ్రామాల బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బ్రాహ్మణపల్లిలో... గడపగడపకు ప్రచారం

## మెదక్ పార్లమెంటు అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ గెలిపించాలని ప్రచారం



మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని వెంకటాపూర్ మరియు బ్రాహ్మణపల్లిలో మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కు మద్దతుగా కాంగ్రెస్ యువ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారాన్ని నిర్వహించారు. వారు ఈ సందర్భాన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఐదు గ్యారంటీలను అమలుపరిచిందని ఇందులో ముఖ్యంగా ఆరోగ్యశ్రీ, 500కు గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తదితర సంక్షేమ పథకాలను అమలు పరిచిందని చెప్పుకొచ్చారు. జరుగుతున్న ఈ పార్లమెంట్ ఎన్నికల తరువాత తెలంగాణ రైతాంగానికి రుణమాఫీ చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట ఇచ్చాడని ఇప్పుడు జరుగుతున్న ఎంపీ ఎలక్షన్లో ప్రజల వద్దకు వెళ్లి చేయి గుర్తుకు ఓటు వేసి నీలం మధు ను లక్ష మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో వెంకటాపూర్ కార్యకర్తలు, బ్రాహ్మణపల్లి కార్యకర్తలు మహిళలు పాల్గొని విజయవంతం చేశారు.

# కూచారం గ్రామంలో బిఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

## మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి మద్దతుగా ఇంటింటి ప్రచారం కారు గుర్తుకు ఓటేసి కేసీఆర్ గిఫ్ట్‌గా ఇవ్వాలి



తూప్రాన్ మేజర్ న్యూస్ : మనోరహాబాద్ మండలం కూచారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి శ్రీ పి వెంకట్రామిరెడ్డి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ శ్రీమతి ర్యాకల హేమలత శేఖర్ గౌడ్, ఎంపీపీ పురం నవనీత రవి ,ముదిరాజ్ మండల పార్టీ అధ్యక్షులు పురం మహేష్ ముదిరాజ్ రంగాయపల్లి మాజీ సర్పంచ్ నాగభూషణం కూచారం మాజీ సర్పంచ్ విట్టల్ యాదవ్ కూచారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో గత పది సంవత్సరాలలో కెసిఆర్ సంక్షేమ పథకాలు చేసినటువంటి అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి తెలియజేయడం జరిగింది.

తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలన్న అలాగే ప్రజలకు అధికార పార్టీలు ఇచ్చినటువంటి హామీలు అమలు కావాలంటే ప్రశ్నించే గొంతుకైనటువంటి బిఆర్ఎస్ పార్టీకి కెసిఆర్ గారికి మనం మన ఓటు కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రజలందరినీ కోరడం జరిగింది.

# నాగులపల్లి జెండా పల్లిలో టిఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

**మెదక్ పార్లమెంటు సభ్యులు వెంకటరామిరెడ్డి మద్దతుగా మండల పార్టీ అధ్యక్షుడు బాబుల్ రెడ్డి, జెడ్పిటిసి భర్త సత్యనారాయణ గౌడ్**



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలం నాగులపల్లి, జెండా పల్లిలో బీఆర్ఎస్ మెదక్ పార్లమెంటు సీటు మళ్లీ బీఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని, అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించి మోసపోయామని ప్రజలు గ్రహించారని, ఈసారి ఓట్లన్నీ కారు గుర్తుకే పడతాయని తూప్రాన్ మండల పార్టీ అధ్యక్షుడు బాబుల్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన పలువురు పార్టీ నాయకులతో కలిసి నాగులపల్లి, జండా పల్లి గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఇంటింటికి తిరిగి ఓటర్లను పలకరించి పార్టీ కరపత్రాలను ఇస్తూ ఓట్లను అభ్యర్థించారు. అవకాశవాద రాజకీయాలకోసం పార్టీలు మార్చే నాయకుల మాటలు నమ్మొద్దని, కాంగ్రెస్ నాయకులు ఓట్లకోసం. వస్తె ఏం చేశారని, నీళ్లు, కరెంటు సమస్యలపై నిలదీయాలని బాబుల్ రెడ్డి రైతులకు, ప్రజలకు సూచించారు. తమ ప్రచారానికి ప్రజల్లో మంచి స్పందన ఉందని పార్టీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి గెలుపు ఖాయమని ఆయన తెలిపారు. కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిని, ఇప్పటి కాంగ్రెస్ పాలనను గమనించి ఓట్లు వేయాలని బాబుల్ రెడ్డి ఓటర్లకు సూచించారు. నాగుల పల్లి చెరువులో ఉపాధి కూలీలతో మాట్లాడారు. వెంకట్రాం రెడ్డి గెలిస్తే ఎలాంటి మేలు జరుగుతుందో వారికి వివరించారు. ఎన్నికల ప్రచారంలో మండల యూత్ కమిటీ అధ్యక్షుడు హరీష్ గౌడ్,మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు అహమద్ తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతి నగర్'లో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం పాల్గొన్న మున్సిపల్ యువత నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం ఉధృతంగా కొనసాగుతోంది. బొల్లారం మున్సిపల్ పరిధిలోని 16'వ వార్డు జ్యోతినగర్'లో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి యువత నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ ఎం.పీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కి మద్దతుగా చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. సకలజనుల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. అనంతరం కాలనీలో మహిళలతో కలిసి ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువజన నాయకులు వాసు , సింహాచలం , దిలీప్ , జైరాం , ఢిల్లీ, సాయి , మున్నా , ప్రసాద్ , మహిళలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించాలి

## జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజన్ న్యూస్ ప్రతినిధి ; ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు శిక్షణ తరగతులు శ్రద్ధగా విని సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శుక్రవారం జిల్లా లోని పి.ఓ, ఏ.పి.ఓ, పోలింగ్ సిబ్బందికి మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండవసారి జరిగిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి పోలింగ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల ఎన్నిక అధికారి కలెక్టర్ మాట్లాడుతూ... ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది ట్రైనింగ్ క్లాస్ లాకు తప్పని సరిగా హాజరు కావాలని తెలిపారు. పోలింగ్ డే సందర్భంగా పి.ఓ లు తీసుకోవాల్సిన చర్యలు, బాధ్యత పై క్లుప్తంగా వివరించారు. ఎన్నికల కమిషన్ ప్రతి అంశానికి విధులకు సంబంధించిన నిబంధనలు జారీ చేసిన నేపథ్యంలో పి.ఓ బుక్ ను పొందుపర్చిన నియమావళి ప్రకారం గా విధులు నిర్వహించాలన్నారు. మాక్ పోలింగ్ సందర్భంగా పాటించవలసిన అంశాల గురించి వివరించారు.మాక్ పోలింగ్ ఉదయం 5.30 గంటల లోగా పూర్తి చేయాలని, కనీసం ఇద్దరు ఏజెంట్లు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. పి.ఓ లు ఎలాంటి పొరపాట్లు చేయరాదని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ రోజు ఈ.వి.ఎం లు తీసుకొని పోలింగ్ డే పూర్తయిన తర్వాత సాయంత్రం కాగానే తిరిగి ఇవ్వవలసిన బాధ్యత పి.ఓ లేదన్నారు. , పోల్ తర్వాత రిపోర్ట్ తయారు చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ని సమర్థవంతంగా అమలు చేయాలని, తప్పులు జరిగితే క్రమ శిక్షణ చర్యలు తీసుకుంటారని,ఓటరు బూత్ దగ్గర బి.ఎల్.ఓ సహాయక కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలిపారు. . ఓటరు జాబితాలో పేరు ఉంటేనే లోనికి రానివ్వాలని,నిర్దేశించిన సమయంలో పోలింగ్ ఏజెంట్ ఉండాలి. ఓటరు స్లీప్ ఐడి కాదని, ఎన్నికల కమిషన్ గుర్తించిన గుర్తింపు కార్డ్ లను తీసుకొని రావాలి అని,రిసెప్షన్ సెంటర్ లో టేబుల్స్ ఎక్కువగా ఏర్పాటు చేయడం జరుగుతుందనీ, పోలింగ్ బూత్ వద్ద టాయిలెట్, త్రాగు నీరు, లైటింగ్, లను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ.వి.ఎం ల బాధ్యత పి.ఓ లదే అన్నారు. పోలింగ్ ఏజెంట్ స్థానిక పోలింగ్ స్టేషన్ లో ఉంటే అతనికి ఓటరు జాబితాలో పేరు ఉంటేనే ఓటు వేయాలి. పోలింగ్ బూత్ ఏజెంట్ ఆ నియోజకవర్గంలో ఓటరు అయి ఉండాలని , అంథూలు ఓటు వేసే సందర్భంగా 18 సంవత్సరాల వయస్సు దాటిన వారు మాత్రమే అర్హులు. సహాయకులుగా వచ్చిన వారికి రైట్ హ్యాండ్ నెక్స్ట్ ఫింగర్ కు సిరా చుక్క వేయాలి. పోలింగ్ సిబ్బందికి సర్వీస్ ఓటరు గా ఫారం-12అ ఇవ్వడం జరుగుతుందనీ ,ఒక్కొక్క ఎలక్షన్ కు నిబంధనలు మారుతున్న నేపథ్యంలో పి.ఓ లు శిక్షణ తరగతులు శ్రద్ధగా విని ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి అని అన్నారు.శిక్షణ కార్యక్రమం ను సాధారణ పరిశీలకులు సమీర్ మాధవ్ కుర్కోటి పరిశీలించారు. ఈ కార్యక్రమం లో మెదక్ ఆర్డిఓ రమాదేవి,తూప్రాన్ ఆర్డీఓ జయచంద్ర, , మెదక్ తహసిల్దార్ శ్రీనివాస్, సైన్స్ అధికారి రాజిరెడ్డి ,పోలింగ్ అధికారులు,సహాయక పోలింగ్ అధికారులు ,ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.




# మెదక్ పోస్టల్ బ్యాలెట్ల ఓట్ల సరళిని పరిశీలించినజిల్లా ఎన్నికల అధికారి / జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; ఐడిఓసి , ఆర్డీవో మెదక్ కార్యాలయంలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ల సరళిని శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి / కలెక్టర్ రాహుల్ రాజ్,జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వరులు, కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ సరళిని , ఎలాంటి పొరపాట్లు చెయ్యొద్దని, ఓటు వేయడానికి వచ్చే ప్రతి ఓటర్ కి గుర్తింపు కార్డు ఉండాలని అన్నారు. ఫారం 13ఏ, 13బి, 13సి లను సరిచూసుకోవాలని, పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ గురించి, రాజకీయా పార్టీలకు, ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు ముందే సమాచారం ఇచ్చామని, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రతీ ఉద్యోగి తన విలువైన ఓటు వినియోగించాలని ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని , పోస్టల్ బ్యాలెట్ల కోసం అన్ని రకాల ఏర్పాట్లు చేసామని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ తెలిపారు ఇతర నియోజక వర్గం నుంచి వచ్చి మెదక్ జిల్లాలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్నవారు ఐ డి ఓ సి , ఆర్డిఓ మెదక్ కేంద్రాలలో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని, తెలియజేశారు .ఈ కార్యక్రమం లో ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



# దేశంలో కార్మికుల హక్కుల పరిరక్షణ ఐ.ఎన్.టి.యు.సితోనే సాధ్యం

- కార్మికవర్గమంతా కాంగ్రెస్ పార్టీనే గెలిపించాలి - కాంగ్రెస్ పాలనా ఉంటేనే కార్మికుల జీవనోపాధికి భద్రత

- ఘనంగా ఐ ఎన్ టి యు సి 77వ వ్యవస్థాపక దినోత్సవాలు - ముఖ్యఅతిథి ఐ.ఎన్.టి.యు.సి జాతీయ అధ్యక్షులు అంబటి కృష్ణ మూర్తి హాజరు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :దేశంలో కార్మికుల హక్కులను పరిరక్షించడంలో ఐ.ఎన్.టి.యు.సి యే నేటికీ కీలక పాత్ర పోషిస్తుందని ఐ.ఎన్.టి.యు.సి జాతీయ అధ్యక్షులు అంబటి కృష్ణ మూర్తి తెలిపారు. దేశ స్వాతంత్రం అనంతరం కేంద్రంలోని కాంగ్రెస్ పాలనలో కార్మిక చట్టాలు, కనీస వేతనాలు, సామాజిక భద్రత మరియు కార్మికుల భద్రత, పారిశ్రామిక వివాదాల చట్టం, కార్మిక సంఘాల చట్టం మరియు కనీస వేతనాల చట్టం వంటి కార్మికుల రక్షణకు సంబంధించిన చట్టాలను రూపొందించడంలో ఐ.ఎన్.టి.యు.సి కీలక పాత్ర పోషించిందని అయన గుర్తు చేసారు. కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ హయాంలో అనేక పోరాటాలు చేసి కార్మికుల సంక్షేమం కోసం 44 కార్మిక చట్టాలను తీసుకవచ్చి ఐ.ఎన్.టి.యు.సి అమలు చేయించిందని, 2014 ఏర్పడ్డ నిరంకుశ మోదీ ప్రభుత్వం ఈ 44 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 కోడ్ లను తీసుకవచ్చి కార్మికుల హక్కులను, సంక్షేమాన్ని పూర్తిగా హరించివేసిందని అయన మండిపడ్డారు. బషీర్ బాగ్, దేశోద్ధారక భవన్ లో శుక్రవారం ఐ.ఎన్.టి.యు.సి తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఐ.ఎన్.టి.యు.సి 77 వ వ్యవస్థాపక దినోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ వ్యవస్థాపక ఉత్సవాల సభకు ఐ.ఎన్.టి.యు.సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడా ఐలయ్య గౌడ్ స్వాగతం పలుకగా అధ్యక్షులు గుంజ శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. అంబటి కృష్ణ మూర్తి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... నేడు మోదీ ప్రభుత్వ పాలనలో శ్రామికవర్గంపై ప్రమాదకరమైన దాడులు జరుగుతున్నాయని వాపోయారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, ఉద్యోగులందరినీ ఐక్యం చేసేందుకు, అవగాహన కల్పించేందుకు ఇలాంటి వేదికలను ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేసారు. పెరిగిన పని భారానికి వ్యతిరేకంగా,మెరుగైన వేతనాలు, పని పరిస్థితుల కోసం,సామాజిక భద్రత, మరియు ట్రేడ్ యూనియన్ హక్కుల కోసం రానున్న కాలంలో పోరాటాలు తీవ్రతరం చేయాలనీ పిలువునిచ్చారు. కార్మికుల సంక్షేమంలో లోతుగా పాతుకుపోయిన ఐ.ఎన్.టి.యు.సి దేశంలోని శ్రామిక వర్గ ఆకాంక్షలను సాకారం చేసేందుకు అంకితమైన సంస్థ అని పేర్కొన్నారు. ఐ.ఎన్.టి.యు.సి సూచనలు, సలహాలతో కేంద్రంలోని గత కాంగ్రెస్ ప్రభుత్వాలు నవరత్న కంపెనీ లతోపాటు అనేక ప్రభుత్వ రంగ సంస్థలు ఏర్పాటు చేసి లక్షలాదిమందికి ఉద్యోగావకాశాలు కల్పించిందని, నేడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు హోల్ సేల్ గా అమ్ముకుంటూ ప్రజలకు ఉద్యోగావకాశాలు లేకుండా చేస్తుందని మండిపడ్డారు. రోజురోజుకు పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, అధిక ధరలను అదుపు చేయకుండా ప్రధాని మోదీ మత విద్వేషాలు రెచ్చగొడుతూ లోక్ సభ ఎన్నికల్లో అడ్డగోలుగా గెలిచేందుకు దేశ యాత్ర చేస్తున్నాడని దుయ్యబట్టారు. కార్మిక, కర్షక, మహిళా, యువత, విద్యార్థి వ్యతరేక విధానాలకు పాల్పడుతున్న బీజేపీ ను ఈ లోక్ సభ ఎన్నికల్లో ఓడించి తగిన బుద్ధి చెప్పాలని అయన కోరారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రద్దు చేసిన కార్మిక చట్టాల వునరుద్ధరణ కోసం బలమైన ఉద్యమాలు నిర్వహించి తిరిగి కార్మిక హక్కులను సాధించుకోవాలని అంబటి కృష్ణమూర్తి పిలువునిచ్చారు. కాంగ్రెస్ ను గెలిపించి కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ను ప్రధాని చేయడానికి కార్మికవర్గమంతా కృషి చేయాలనీ అంబటి కృష్ణ మూర్తి విజ్ఞప్తి చేసారు. గుంజ శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికుల జీవితాలను మెరుగుపరిచేందుకు జరిగిన పోరాటాలలో ఐ.ఎన్.టి.యు.సి కీలక పాత్ర పోషించిందని గుర్తు చేసారు. ఐ.ఎన్.టి.యు.సి కష్టపడి సంపాదించిన కార్మిక చట్టాలు మోడీ ప్రభుత్వంలో కోల్పోయాయని ఆవేదన వ్యక్తం చేసారు. కార్మిక చట్టాలను క్రోడీకరించే పేరుతో కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా కార్మికుల హక్కులను తగ్గించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేసారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రజా మరియు కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఆందోళనలు ఉద్ధృతం చేస్తామని గుంజ శ్రీనివాస్ హెచ్చరించారు. గూడా ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ మోడీ నేతృత్వంలోని పదేళ్ల బిజెపి ప్రభుత్వం కార్మికుల జీవనోపాధి మరియు పని పరిస్థితులపై కనికరంలేని దాడిని చేసిందని, కార్మికులు కష్టపడి సాధించుకున్న హక్కులను కాలరాసి, బడా కార్పొరేట్ల కు హద్దులేని దోపిడీని సులభతరం చేసేందుకు గత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన 44 కార్మిక చట్టాలను రద్దు చేసిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానాల వల్ల కేంద్ర ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థల్లో శాశ్వత ఉపాధి గణనీయంగా తగ్గిపోయిందని అన్నారు. కార్పొరేట్ లకు ఊడిగం చేస్తూ దేశ ప్రజలకు ఉద్యోగ, ఉపాద అవకాశాలు లేకుండా చేస్తున్న బీజేపీ ను ఈ లోక్ సభ ఎన్నికల్లో చిత్తుగా ఓడించి తరిమికొట్టాలని గూడా ఐలయ్య గౌడ్ పిలువునిచ్చారు. ఈ సభలో ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షులు సతీష్ బాబు వందన సమర్పణ చేయగా దళిత సంక్షేమ సంఘం అధ్యక్షులు ఏ.వి. జేమ్స్, గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చాంద్ పాషా, ఐ.ఎన్.టి.యు.సి జాతీయ కార్యనిర్వాహక కార్యదర్శి నడిమిటి నాగ రాజు, నేతలు ఏ, రమేష్ యాదవ్, వి. అనిల్ రెడ్డి, జి. భాస్కర్, సి. గురు ప్రసాద్ రావు, ఏం. కృష్ణ రెడ్డి మహిళా నాయకురాలు నాగమణి పాల్గొన్నారు.

# ఇండియామార్ట్ ఇంటర్‌మెష్ లిమిటెడ్ - నాలుగవ త్రైమాసికం ముగింపు



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఇండియామార్ట్ ఇంటర్‌మెష్ లిమిటెడ్ (ఇండియామార్ట్ గా లేదా కంపెనీగాసూచించబడిన),మార్చి 31,2024 తో ముగిసే పూర్తి సంవత్సరం నాలుగవ త్రైమాసికం కోసం తమ ఆర్థిక ఫలితాలను శుక్రవారం ప్రకటించింది. ఈ సందర్భంగా ఈ సామర్థ్యంపై వ్యాఖ్యానిస్తూ,చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దినేష్ అగర్వాల్ ఇలా అన్నారు. ఆదాయం, డిఫర్డ్ రెవిన్యూ, లాభాలు నగదు ప్రవాహాల్లో స్థిరమైన వృద్ధితో మేము ఆర్థిక సంవత్సరాన్ని ముగించాము .గొప్ప ఉత్పత్తి మరియు కస్టమర్ అనుభవాన్ని వారికి కేటాయించడం ద్వారా ఆన్‌లైన్ లో వృద్ధి చెందడానికి మరిన్ని వ్యాపారాలను ఆరంభించడంపై మా దృష్టి కేంద్రీకరించబడిందని తెలిపారు .కార్యకలాపాల నుండి శక్తివంతమైన నగదు ప్రవాహం మా విలువ ప్రతిపాదనను మరింత శక్తివంతం చేయడంలో నిరంతర పెట్టుబడుల నేపథ్యంలో,వ్యాపారాల మధ్య పెరుగుతున్న ఇంటర్‌నెట్ అనుసరణలో స్థిరమైన లాభదాయక మైన వృద్ధిని మేము నమ్ముతున్నాం అన్నారు. ఎఫ్‌వై2024 వెర్సెస్ ఎఫ్‌వై2023 రూ.1,197 కోట్ల కార్యకలాపాలు నుండి మొత్తం ఆదాయం, వైఓవై వృద్ధి 21%, ఈబీఐటీడీఏ లాభం 29%కి ప్రాతినిధ్యంవహించే రూ. 334 కోట్లకి స్వతంత్ర ఈబీఐటీడీఏ కార్యకలాపాలు నుండి ఉత్పన్నమైన మొత్తం నగదు రూ. 559 కోట్లు. బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ప్రతి షేర్ కు రూ.20 ఆర్థిక డివిడెండ్ ను సిఫారసు చేశారు.క్యూ4 ఎఫ్‌వై2024 వెర్సెస్ క్యూ4 ఎఫ్‌వై2023 ఈరూ.315 కోట్ల కార్యకలాపాలు నుండి మొత్తం ఆదాయం, వైఓవై వృద్ధి 17%, ఈబీఐటీడీఏ లాభం 30%కి ప్రాతినిధ్యంవహించే రూ. 90 కోట్లకి స్వతంత్ర ఈబీఐటీడీఏ కార్యకలాపాలు నుండి ఉత్పన్నమైన మొత్తం నగదు రూ. 260 కోట్లు.మొత్తం ఆర్థికపరైన ప్రధానాంశాలు (క్యూ4 ఎఫ్‌వై2024): ఇండియామార్ట్ కార్యకలాపాల ద్వారా మొత్తం ఆదాయాన్ని రూ. 315 కోట్లతో పోల్చినప్పుడు గత ఏడాది ఇదే త్రైమాసికం సమయంలో రూ. 269 కోట్లకు ఉంది, ఇది 17% వృద్ధిని సూచిస్తోంది. దీనిలో ఇండియామార్ట్ స్వతంత్ర ఆదాయం రూ. 299 కోట్లు బిజీ ఇన్ఫోటెక్ ఆదాయం రూ. 14 కోట్లు ఉంది, ఇది వైఓవై ఆధారంగా వరుసగా 17%, 24% వృద్ధిని నమోదు చేస్తోంది. కస్టమర్ నుండి కలక్షన్స్ 16% వృద్ధి చెంది, త్రైమాసికానికి రూ. 484 కోట్లకు పెరిగాయి, ప్రాథమికంగా స్వతంత్ర కలక్షన్స్ రూ. 465 కోట్లు మరియు బిజీ ఇన్ఫోటెక్ కలక్షన్స్ రూ. 18 కోట్లు 16%, 24% వృద్ధిని వరుసగా సూచిస్తున్నాయి. మార్చి 31, 2024న డిఫర్డ్ రెవిన్యూ రూ.1440కి పెరిగింది, ఇది 24% వైఓవై వృద్ధిని సూచిస్తోంది. దీనిలో ప్రాథమికంగా ఇండియామార్ట్ స్టాండ్‌అలోన్ డిఫర్డ్ రెవిన్యూ రూ.1395 కోట్లు, బిజీ ఇన్ఫోటెక్ డిఫర్డ్ రెవిన్యూ రూ.43 కోట్లు ఉన్నాయి. వైఓవై ఆధారంగా వరుస గా 23%, 59% వృద్ధిని నమోదు చేస్తున్నాయి.త్రైమాసికంలో మొత్తం లాభం రూ. 100 కోట్లు. ఇది 25% లాభాన్ని సూచిస్తోంది. త్రైమాసికం కోసం కార్యకలాపాల నుండి నగదు ప్రవాహం రూ. 260 కోట్లు. నగదు పెట్టుబడుల బ్యాలెన్స్ మార్చి 31, 2024 నాటికి రూ. 2,340 కోట్లుగా నిలిచింది. స్టాండ్‌అలోన్ ఫైనాన్షియల్ ప్రధానాంశాలు (క్యూ4 ఎఫ్‌వై2024): గత ఏడాది సమయంలో రూ. 256 కోట్లతో పోల్చినప్పుడు కార్యకలాపాల నుండి స్టాండ్‌అలోన్ ఆదాయం రూ.299 కోట్లకు పెరిగింది. ఇది 17% వృద్ధిని సూచిస్తోంది. వృద్ధి సప్లైయర్స్ కు చెల్లించడం నుండి పొందడంలో మెరుగుదల ద్వారా చెల్లింపు సప్లైయర్స్ సంఖ్యలో 6% పెరుగుదల ద్వారా ప్రాథమికంగా 10% ద్వారా ప్రోత్సహించబడింది. కస్టమర్ నుండి కలక్షన్స్ త్రైమాసికం కోసం రూ. 465 కోట్లకు మరియు డిఫర్డ్ రెవిన్యూ మార్చి 31, 2024 నాటికి రూ.1,395 కోట్లకు పెరిగి వైఓవై వృద్ధి 23% సూచిస్తున్నాయి. త్రైమాసికం కోసం ఈ బిఐటిడిఏ రూ. 90 కోట్లుగా ఉండి లాభం 30% ని సూచిస్తోంది. త్రైమాసికానికి మొత్తం లాభం రూ. 92 కోట్లుగా ఉండి 27% లాభాన్ని సూచిస్తోంది. కార్యకలాపాల ప్రధానాంశాలు:(క్యూ 4 ఎఫ్‌వై 2024): ఇండియామార్ట్ క్యూ4 ఎఫ్‌వై24 లో 24 మిలియన్స్ విలక్షణమైన వ్యాపార సందేహాలను నమోదు చేసింది,ఇది 14% వైఓవై వృద్ధిని సూచిస్తోంది. సప్లైయర్ స్టోర్ ఫ్రంట్ 7.9 మిలియన్ కు పెరిగింది,ఇది 5% వైఓవై యొక్క పెంపుదల చెల్లింపు సప్లైయర్స్ 214 వేలకు పెరిగారు,ఇది త్రైమాసికం సమయంలో 3 వేల సబ్‌స్క్రైబర్స్ యొక్క మొత్తం చేరికను సూచిస్తోంది.

# ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా కరోల్ ఫుర్టాడో




హైదరాబాద్, మేజర్ న్యూస్: ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఈ ఏడాది మే 1 నుండి అమల్లోకి వచ్చేలా మూడు సంవత్సరాల పాటు బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా కరోల్ ఫుర్టాడో నియమితులైనట్లు ప్రకటించింది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ కరోల్ ఫుర్టాడో నియామకాన్ని ఆమోదించింది. బ్యాంక్ తదుపరి 8వ ఎ జి ఏం బ్యాంక్ తన వాటాదారుల ఆమోదాన్ని కోరుతుంది. ఫుర్టాడో బ్యాంక్ ప్రారంభం ఉన్నారు. చీఫ్ హ్యూమన్ రిసోర్స్ ఆఫీసర్, హెడ్ ఆఫ్ ఆపరేషన్స్ అండ్ సర్వీస్ క్వాలిటీ చీఫ్ బిజినెస్ ఆఫీసర్స్ సిబిఓ తో సహా పలు కీలక పదవులను చేపట్టారు. ఏం ఎస్ ఫుర్టాడో ప్రముఖ వ్యాపారం, బ్యాంకింగ్ కార్యకలాపాలు, క్రెడిట్, అనుభవంతో వస్తుంది. ఉజ్జీవన్‌కు నిర్మించిన నాయకత్వ బృందంలో ఆమె కీలక సభ్యురాలు. -ఏం ఎఫ్ ఐ నుండి స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌గా సంస్థ యొక్క పరివర్తనలో ఆమె కీలక పాత్ర పోషించారు. ఉజ్జీవన్‌ను పని చేయడానికి ఒక గొప్ప ప్రదేశంగా గుర్తించడంలో కీలక పాత్ర పోషించారు. ఆమె గతంలో ఏ యెన్ జెడ్ బ్యాంక్ మస్కట్ సెంచూరియన్ బ్యాంక్ లిమిటెడ్‌తో కలిసి బాధ్యతలు నిర్వహించారు . 2009లో, కరోల్ ఆమె ప్రదర్శించిన వృత్తిపరమైన నిబద్ధతకు గుర్తింపుగా ఉమెన్స్ వరల్డ్ బ్యాంకింగ్ ద్వారా ఫైనాన్షియల్ ఉమెన్స్ అసోసియేషన్ అవార్డును అందుకున్నారు. ఆమె మౌంట్ కార్మెల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, బెంగుళూరు నుండి పోస్ట్ గ్రాడ్యుయేట్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, అహ్మదాబాద్, హార్వర్డ్ బిజినెస్ స్కూల్, బోస్టన్ నిర్వహిస్తున్న వ్యూహాత్మక నాయకత్వ కార్యక్రమాలలోపాలు పంచుకున్నారు

## వేతన సవరణలో నాలుగో తరగతి ఉద్యోగులకు న్యాయం చేయాలి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :వేతన సవరణలో నాలుగో తరగతి ఉద్యోగులకు న్యాయం చేయాలని తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం ప్రతినిధులు రాష్ట్ర వేతన సవరణ సంఘంకు విన్నవించింది. పెరిగిన ధరలు, జీవన వ్యయం దృష్టిలో పెట్టుకుని నాలుగో తరగతి ఉద్యోగులకు కనీస వేతనం రూ.35 వేలు ఉండేటట్లు చూడాలని, 51 శాతం ఫిట్ మెంట్ ప్రకటించాలని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం జ్ఞానేశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్ తదితరుల నేతృత్వంలోని ప్రతినిధి బృందం శుక్రవారం రాష్ట్ర వేతన సవరణ సంఘం చైర్మన్ ఎన్.శివశంకర్ ను కలిసి నాలుగో తరగతి ఉద్యోగుల ప్రతిపాదనలు అందచేశారు. అనంతరం గడ్డం జ్ఞానేశ్వర్, కొండూరు గంగాధర్ లు మాట్లాడుతూ పలు ప్రభుత్వ శాఖల్లో పార్ట్ టైం, డైలీ వేజెస్, ఎన్‌ఎంఆర్ లుగా 30 ఏళ్లుగా పని చేస్తున్నప్పటికీ తక్కువ వేతనం ఇస్తున్నారని, దీని దృష్ట్యా కనీస వేతనం 35 వేల రూపాయలు ఇవ్వాలని కోరారు. 10 ఏళ్లుగా యూనిఫాం ఇవ్వడం లేదన్నారు. ఇప్పుడు 5 ఇంక్రిమెంట్లు ఇస్తున్నారని, వీటిని ఏడుకు పెంచాలని చెప్పారు. రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కొంగర కలాన్ కు మారడం వల్ల కేవలం 15 శాతం హెచ్‌ఆర్‌ఏ ఇస్తున్నారని, కొత్త పీఆర్సీ లో 30 శాతం హెచ్‌ఆర్‌ఏ ఇవ్వాలని కోరారు. అటవీ, సహకార, పంచాయతీరాజ్, నీటి పారుదల, జూపార్క్ లలో పని చేసే నాలుగో తరగతి ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఈ సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని వివరించారు. తమ ప్రతిపాదనల పట్ల పీఆర్సీ కమిటీ చైర్మన్ శివశంకర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖాదర్ బిన్ హుస్సేన్, పి.రాజేందర్, కృష్ణవేణి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## కిషన్‌రెడ్డి గెలుపుకోసం బీజేపీ కార్నర్ మీటింగ్...



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : గాంధీనగర్ డివిజన్‌లో బీజేపీ కార్నర్ మీటింగ్‌నిర్వహించింది. బీజేపీ కార్యకర్తలు, నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గాంధీనగర్ కార్పొరేటర్ ఏ.పావని వినయ్ కుమార్ మాట్లాడుతూ సికింద్రాబాద్ లోక్‌సభనియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి గెలుపును ఎవ్వరూ ఆపలేరని పేర్కొన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గంలో అన్ని డివిజన్లలో బీజేపీ కార్పొరేటర్లే ఉన్నారని, ముషీరాబాద్‌నుండి బీజేపీకి భారీ మెజారిటిని బీజేపీ సాధిస్తుందని,గాంధీనగర్ డివిజన్ ప్రజలు బీజేపీ వెంటే ఉన్నారని పావని వినయ్‌కుమార్ పేర్కొన్నారు.

# తూప్రాన్ మండల ముదిరాజ్ కులస్తులు బిఆర్ఎస్‌కు తీర్మానం

## మెదక్ పార్లమెంట్ సభ్యులు వెంకటరామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి
## ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి



తూప్రాన్ మేజర్ న్యూస్ : గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధిలో వెంకట్రాంరెడ్డి పాత్ర ఎంతో ఉంది – ఆయనకే మా మద్దతు తెలిపిన ముదిరాజ్ కులస్తులు , తూప్రాన్ మండలం వెంకటాయపల్లి శివారులోని ఫంక్షన్ హాలులో శుక్రవారం ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొట్టాల యాదగిరి అధ్యక్షతన మండల స్థాయి ముదిరాజ్ కులస్తుల సమావేశం జరిగింది. మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి ముదిరాజ్ కులస్తులు సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. తూప్రాన్ మండల ముదిరాజ్ సంఘం నాయకుడు జిన్నా రాజు మన్నే కృష్ణ గుమ్మడి శ్రీను పాండు సత్యనారాయణ పిట్ల చంద్రం ముదిరాజ్ గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ మీటింగు కు ముఖ్య అతిథిగా రాష్ట్ర ముదిరాజ్ మహా సభ ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి హాజరు కావడం జరిగింది ఈ సందర్భంగా యాదగిరి మాట్లడుతూ గత కెసిఆర్ ప్రభుత్వంలో సబ్బండ వర్గాలకు న్యాయం జరిగిందని పేర్కొన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వంలో సబ్బండ వర్గాలకు న్యాయం జరిగింది అని అదే విదంగా వెంకట్రాంరెడ్డి గారు ఇక్కడి ప్రజలకు సుపరిచితులు అని మంచి మనసున్న మనిషి కష్టపడే వక్తి అని అలంటి వారు మన ఎంపీ అయితే బాగుంటుందని కాబట్టి వారిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలి అని చెప్పడం జరిగింది అదే విదంగా మల్లన్నసాగర్లో కొండపోచమ్మ సాగరులో అయన శ్రమ ఉన్నదని గజ్వెల్ అభివృద్ధిలో తన పాత్ర ఉన్నదిని చెప్పారు అందుకని వారికి సంపూర్ణ మద్దతు తెలపాలి అని చెప్పారు. ఎంపి అభ్యర్థి వెంకటరామిరెడ్డి గారు ముదిరాజ్ సంఘం నాయకులతో ఫోన్లో మాట్లాడుతూ తాను గెలిస్తే 100 కోట్లతో పివిఆర్ ట్రస్ట్ ఏర్పాటు చేసి దాని ద్వారా పేద విద్యార్థులకు విద్య కోసం సహాయం చేస్తానని తెలియజేశారు అదేవిధంగా నియోజకవర్గానికి ఒక ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసి ఒక రూపాయికే ఆ ఫంక్షన్ హాల్లో పేద కుటుంబాలకు పెళ్లిళ్లు చేసుకోవడానికి అందుబాటులోకి తీసుకొస్తానని హామీ ఇచ్చారు.... అదేవిధంగా మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు గారు ఫోన్ లో మాట్లాడుతూ తూప్రాన్ మండలంలో బడా నాయకులు పార్టీకి కష్ట కాలంలో మోసం చేసి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిపోయారు... అలాంటి వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని... నమ్మకద్రోహం చేసిన వారిని క్షమించేది లేదని... తిరిగి పార్టీలోకి తీసుకునేది లేదు... కష్టకాలంలో పార్టీకి అండగా ఉన్న తూప్రాన్ మండలం ముదిరాజ్ సోదరులకు కృతజ్ఞతలు తెలియజేశారు... మళ్లీ మన పార్టీ అధికారంలోకి వస్తుంది... అని నాయకులకు ధీమా వ్యక్తం చేశారు... ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు... క్యాసాని జ్ఞానేశ్వర్ కు చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ అవకాశం ఇచ్చిందని... ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం సభ్యులకు తెలియజేశారు... ముదిరాజులకు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించామని గుర్తు చేశారు... ఈ కార్యక్రమంలో.... మర్పెడగ గ్రామంలో తూప్రాన్ మండలం ముదిరాజ్ సంఘం నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో సంఘం నాయకులందరూ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి గారికి పూర్తి మద్దతు ప్రకటించారు... అదేవిధంగా మాజీ మంత్రివర్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు సంఘం నాయకులతో ఫోన్లో మాట్లాడుతూ ముదిరాజ్ సోదరులకు కృతజ్ఞతలు తెలియజేశారు. మళ్లీ మన పార్టీ అధికారంలోకి వస్తుందని నాయకులకు ధీమా వ్యక్తం చేశారు ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు... క్యాసాని జ్ఞానేశ్వర్ కు చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ అవకాశం ఇచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన పలువురు ముదిరాజ్ కుల పెద్దలు పాల్గొన్నారు.

# అధికారం ఉన్న అభివృద్ధి సున్న

## కాంగ్రెస్ నాయకులు జైపాల్ రెడ్డి,వి.వరప్రసాద్ రెడ్డి

### బిఆర్ఎస్ రోడ్డు షోలో మాజీ జెడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకులు ఫైర్



జిన్నారం మేజర్ న్యూస్:దాదాపు 20 సంవత్సరాలు అధికారంలో ఉన్న ఏ రోజు అభివృద్ధిని పట్టించుకోకుండా కాలయాపన చేసి ఉన్నపలంగా బొల్లారంపై ప్రేమ పుట్టుక రావడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ నాయకులు పి. జైపాల్ రెడ్డి, వి.వరప్రసాద్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం బొల్లారంలో కాంగ్రెస్ నాయకులతో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ నిర్వహించిన రోడ్డు షోలో మాజీ జడ్పిటిసి బాల్ రెడ్డి హరీష్ రావు పై వ్యాఖ్యానించడంపై తీవ్రంగా మండిపడ్డారు. 20 ఏళ్లుగా అధికారంలో ఉన్నా కూడా ఏ రోజు బొల్లారం మున్సిపాలిటీ అభివృద్ధికి పాటుపడని వ్యక్తి ఎన్నికలవేళ ప్రజలను మోసగించాలనే ఉద్దేశంతో మరోసారి మాయమాటలు చెబుతున్నాడని ఎద్దేవా చేశారు. పదేళ్లు కాంగ్రెస్, మరో పదేళ్లు బిఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో పదవులు అనుభవించాడే తప్ప బొల్లారం మున్సిపాలిటీ అభివృద్ధికి ఏ రోజు కృషి చేయలేడు అన్నది నగ్న సత్యం. గాంధీనగర్ లో డంపు యార్డ్ తో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పట్టించుకోలేదని, సామాన్య ప్రజలకు తాగునీటిని అందించలేని దుస్థితికి తీసుకెళ్లాడని విమర్శించారు. ఇక బీసీ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ చెప్పనవసరం లేదన్నారు. మున్సిపాలిటీలోని సమస్యలను ప్రస్తావించాలంటే సమయం సరిపోదు అన్నారు. అలా అన్ని విధాలుగా బొల్లారాన్ని వెనుకబాటు తనానికి గురిచేసిన మొదటి వ్యక్తి మాజీ జడ్పిటిసి బాల్ రెడ్డి అన్ని తీవ్రంగా మండిపడ్డారు. కేవలం ఎన్నికల సమయంలో మరోసారి ప్రజలను మోసగించేందుకు కుట్ర పన్నుతున్నారని తెలిపారు. ప్రజలు అంత గమనిస్తున్నారని వారికి ఎప్పుడు ఎలా బుద్ధి చెప్పాలో తెలుసు అని వి. వరప్రసాద్ రెడ్డి అన్నారు. అనంతరం కాంగ్రెస్ మున్సిపల్ శాఖ అధ్యక్షుడు పి. జైపాల్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలను బెదిరింపులకు గురి చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. వారిది ధన బలమైతే మాది అంగబలం అన్నారు. ఎన్ని కుట్రలు చేసిన ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడం తధ్యమన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గోపాలమ్మ, కోఆప్షన్ సభ్యుడు మునీర్ , నాయకులు వెంకటయ్య , నర్సింహారాజు , తహీర్ , బషీర్ , ఇమ్రాన్ , ప్రవీణ్ , ఉపేందేర్ , సాయి తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి వి.వి.ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలోని పోచమ్మ బస్తిలో నివసించే ఒడిశా వాసి రనజన్గిరి(45సం) అనారోగ్యం'తో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న మున్సిపల్ కాంగ్రెస్ యువత నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం వి.వి.ఆర్ ఫౌండేషన్ తరఫున అంత్యక్రియల నిమిత్తం అయిదు వేల రూపాయల(5,000/-టబ) ఆర్థిక సహాయాన్ని అందించారు. అదేవిధంగా హార్టెక్స్ పరిశ్రమ యూనియన్ సభ్యులు మానవత్వంతో ముందుకు వచ్చి అయిదు వేల రూపాయిల(5,000/-) ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆపద సమయంలో అండగా నిలిచిన దాతలకు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు లక్కన్ , ధర్మేందర్ , జితేందర్ , బసంత , బిపు , అనిల్ , దీపు , కాలనీవాసులు పాల్గొన్నారు.

# కెజెఆర్ ఆనంద్ కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో
# వినాయక నగర్ కాలనీలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్



జిన్నారం మేజర్ న్యూస్:భారతీయ జనతా పార్టీ బొల్లారం మున్సిపల్ అధ్యక్షులు కెజెఆర్ ఆనంద్ కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని వినాయక నగర్ కాలనీలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేసారు.రాష్ట్ర పార్టీ ,బీజేపీ జిల్లా పార్టీ అధ్యక్షురాలు సి. గోదావరి అంజిరెడ్డి ఆదేశాల మేరకు వినాయక నగర్ కాలనీలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ ఇంచార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడెల్లి రవీందర్ హాజరైయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రానున్న రోజుల్లో బీజేపీ పార్టీకి మీ అమూల్యమైన ఓటు వేసి బీజేపీ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావును గెలిపించి నరేంద్ర మోడి కి మద్దత్తు తెలుపాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి టీ.మేఘన రెడ్డి, జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి, స్రవంతి రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు టీ. రవీందర్ రెడ్డి, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి అఖిల్, మున్సిపల్ పరిధిలోని శక్తి కేంద్ర ఇంచార్జిలు,భూత్ అధ్యక్షులు,పార్టీ కార్యకర్తలు, భారీ ఎత్తున మహిళలు, తదితరులు పాల్గొన్నారు.